


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
శుక్రవారం 21 జూన్ 2024
పేజీలు 8



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు

- ఏకకాలంలో పలుచోట్ల నిర్వహించిన సోదాలు
- దాడులలో సుమారు 40 మంది అధికారులు
- అక్రమ మైనింగ్ వ్యవహారమే కారణమా...
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం









పటాన్ చెరు మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఈడీ దాడులు జరుగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి ఈడీ (ఎన్ఫోర్స్ మెంట్) అధికారులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి లతో పాటు బంధువుల ఇండ్లు, వారికి సంబంధించిన కార్యాలయాలలో ఏకకాలంలో సాయంత్రం వరకు సోదాలు నిర్వహిస్తున్నారు. సుమారు 40 మందికి పైగా అధికారులు ఈ దాడులలో పాలు పంచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమ మైనింగ్ తో పాటు రియల్ ఎస్టేట్ లో భారీ పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉండడంతో పాటు పలువురు ఫిర్యాదుతో ఈడీ అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం.

వివరాలు 2లో

## ప్రతి ఒక్కరు... వ్యక్తిగత శుభ్రత పాటించాలి

- బాలికల్లో రక్తహీనత పోవాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి.
- సంవత్సరంలో రెండు సార్లు నులిపురుగులు ( అల్బెన్డ జోల్) మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





వివరాలు 3లో

## నులి పురుగులను నిర్మూలించాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తూప్రాన్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా లో ఒక సంవత్సరం వయస్సు పిల్లల నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 2,36,000 మంది పిల్లలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా సిబ్బందిచే వేయడం జరుగుతుందని ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవన్నారు. ఈ మాత్రలు ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని ఒక అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మెదక్ జిల్లాలోని ప్రతి పాఠశాల ప్రతి అంగన్వాడీ కేంద్రము ప్రతి కాలేజీలో ఒకరు విధిగా మాత్రల అందించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని గ్రామస్థాయిలో పట్టణ స్థాయిలో టామ్ టామ్ చేయడం ద్వారా ప్రజలందరికీ నులిపురుగుల నిర్మూలన కోసం ప్రచారం చేయాలని ఆదేశించారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయిలోకి వైద్య సిబ్బంది వెళ్లి కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. నులిపురుగులు పిల్లలు ఆరుబయట ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయటం వలన అపరిశుభ్ర పరిసరాల వలన ఈవి సంక్రమిస్తాయని పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, చురుకుదనం ,పోషకాహార లోపం ,ఆకలి లేకపోవుట, బలహీనత ,ఆందోళన, కడుపునొప్పి ,వికారము విరోచనాలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయి అన్నారు. నులిపులురు ఉండడం వల్ల పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని, పాఠశాల హాజరు శాతం తగ్గిపోవడం ,పిల్లల్లో కడుపు నొప్పి లాంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీటిని తాగాలని ఆహారంపై మూతలు ఉంచాలని ,పండ్లు, కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని ఆరు బయట ఆడుకునేటప్పుడు కాళ్లకు పాదరక్షలు ధరించాలని భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని తెలియజేశారు. నులిపురుగుల నిర్మూలన కోసం ఉపాధ్యాయులు ,అంగన్వాడీలు అందరు తమ వంతు కృషిగా చేయాల్సిన అవసరం ఉందని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వారి ఆరోగ్యాన్ని సంరక్షించుటకు మన అందరి కర్తవ్యం అని ఆరోగ్యకరమైన భావిభారత సమాజాన్ని అందించాలంటే నులి పురుగులను నిర్మించాలని పేర్కొన్నారు. నులిపురుగులు నివారణ కోసం ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలగజేయవని, ఒకవేళ నీదైన సమస్య ఏర్పడినట్లయితే దగ్గర్లోని వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అనంతరం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు స్వయంగా పిల్లలకు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు అధికారులు సిబ్బంది కూడా వేసుకున్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

# ఇంట్లో ఈడీ సోదాలు

మొదటిపేజీ తరువాయి...

పటాన్ చెరు మండలం లక్డారం గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి కి సంబంధించిన సంతోష్ సాండ్ మైనింగ్ తమకు కేటాయించిన భూమితోపాటు 11 ఎకరాలలో అక్రమ మైనింగ్ చేసినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ అక్రమాలపై విచారణకు సంగారెడ్డి ఆర్డీవో నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీలో అక్రమాలు జరిగింది నిజమేనని తేల్చడంతో ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. 20 రోజులు సంగారెడ్డి జైల్లో ఉన్న ఆయన బెయిల్ పై బయటకు వచ్చారు. మైనింగ్ అధికారులు అనధికారిక మైనింగ్ చేసినందుకు గాను క్రషర్ యాజమాన్యానికి రూ.341 కోట్ల పైన పెనాల్టీ ని విధించారు. దానికి తోడు రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు రావడంతో పాటు అక్రమ మైనింగ్ పై పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఈడీ అధికారులు ఎమ్మెల్యే, ఆయన బంధువుల నివాసాలతో పాటు ఆయన కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాల్లో ప్రధానంగా అక్రమ మైనింగ్ వ్యవహారంతో పాటు బినామీ పేర్లపై పెట్టుబడుల గురించి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాలు పూర్తయితేనే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అతని సోదరుని ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తుండడంతో బీఆర్ఎస్ శ్రేణులు, వారి అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఈడీ సోదాలతో పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# ప్రతి ఒక్కరు...

# వ్యక్తిగత శుభ్రత పాటించాలి



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . గురువారం సంగారెడ్డి కేంద్రం , కింది బజార్లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు నులిపురుగులు ( అల్బెన్డ జోల్) మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నులి పురుగుల వల్ల రక్తహీనత , బలహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శారీరకంగా , మానసికంగా ఎదగకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు . దీనిద్వారా చదువులో వెనుకబడతారని , భవిషత్ పాడవుతుంది తెలియజేసారు . పిల్లలు బాగా చదవాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. చాలామంది బాలికల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని, ఈ సమస్య ను అధికమించాలంటే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనతను అధికమించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో రెండు సార్లు అల్బెన్డ జోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకోవాలన్నారు . ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని , చేతులు శుభ్రత ఎలా చేసుకోవాలి అనే దానిపై పిల్లలకు అవగాహన కల్పించారు . అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డి ఐ ఓ డాక్టర్ శశాంక్ దేశ్పాండే , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ శశాంక్, పాఠశాల ప్రిన్సిపల్ రోజా, శ్రీరామ్ సుధాకర్, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు,, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ కేంద్రాలపై టాస్కోఫర్స్ పోలీసుల దాడులు

- నలుగురు నిందితులతో పాటు, **840** సిలిండర్లు, **9**-గూడ్స్ వాహనాలు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్కోఫర్స్ బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. స్పెషల్ టాస్కోఫర్స్ బృందాలు రెండు చోట్ల దాడులు నిర్వహించారు. వీటి వివరాలను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వెల్లడించారు. ఈ దాడులలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు గురువారం తేది: 20.06.2024 నాడు ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో రోహన్ ట్రేడర్స్ పై దాడులు నిర్వహించి, ట్రేడర్స్ యజమాని బొక్క శ్రీనివాస్ తిమ్మానగర్ రోడ్డు, పిట్లం గ్రామం, మండలం. ప్రస్తుతం నివాసం ఇస్నాపూర్ గ్రామం. ప్రజలు గృహావసరాలకు వినియోగించే డోమెస్టిక్ గ్యాస్ ను అక్రమంగా కొనుగోలు చేసి, తన రోహన్ ట్రేడర్స్ గోడౌన్ నందు రహస్యంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు రిఫిల్లింగ్ చేసి అధిక ధరకు విక్రయించడం జరుగుతున్నట్లు గుర్తించి, 09-సిలిండర్స్ రవాణా చేస్తున్న వాహనాలు, 73-ఫుల్ గ్యాస్ సిలిండర్లు, 661- ఖాళీ గ్యాస్ సిలిండర్లు మొత్తం 734 సిలిండర్లు, 03 నిందితులతో పాటు స్వాధీనపరుచుకొన్న సొత్తును చట్ట రిత్య తగు చర్యల కోసం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా ఇస్నాపూర్ గ్రామం సాయి కాలనీకి చెందిన మాదిరి రవీందర్ తన షాప్ నందు అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించి, 03 తూకం మిషన్స్, 03 గ్యాస్ రీఫిల్లింగ్ మిషన్స్, 53 ఫుల్ గ్యాస్ సిలిండర్లు, 53 ఖాళీ గ్యాస్ సిలిండర్లు, మొత్తం 106 గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనపరుచుకొని, నిందితునితో సహ స్వాధీనపరుచుకొన్న సొత్తును చట్ట రిత్య తగు చర్యల కోసం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైనా డిసిసి ప్రధాన కార్యదర్శి



నిజాంపేట్ సూర్య మేజర్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన సాయిలు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మల్లేశం సుదర్శన్ రవి శ్రీకాంత్ శివ స్వామి దాస్ రమేష్ జైలు పల్వట్ల సాయిలు బాలరాజు బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆరోగ్యానికి ఆల్బెండజోల్

ముస్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి
విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసిన వైద్యాధికారులు





జిన్నారం మేజర్ న్యూస్:పిల్లలను పట్టిపీడించే సమస్యల్లో నులిపురుగులు అతి ప్రధానమైనవి అని వీటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యాధికారులతో కలిసి విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నులి పురుగుల నిర్మూలన దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివే ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా నులిపురుగుల మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం మంగీలాల్, డాక్టర్ రాధిక,డాక్టర్ భవాని, పి హెచ్ ఎన్ స్వరూప రాణి, ఎం పి హెచ్ ఎస్ భారీ, ఏఎన్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు దేవమ్మ, జహీదా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులు తనిఖీ చేసిన మియాపూర్ డిపో2 అధికారులు

ఫుట్ బోర్డు ప్రయాణం ప్రమాదకరం
మియాపూర్ డిపో-2 మేనేజర్ వెంకటేశం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్సులను మియాపూర్ డిపో-2 కు చెందిన అధికారులు గురువారం ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డిపో-2 మేనేజర్ వెంకటేశం మాట్లాడుతూ... విద్యార్థులు ప్రయాణికులు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణం చేయడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. కదులుతున్న బస్సుల్లో ఎక్కడం, దిగడం చేయకూడదన్నారు. ఈ విధమైన చర్యలతో ప్రయాణికులతో పాటు ఫుట్ బోర్డు ప్రయాణంలో ఉన్న వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆర్టీసీ బస్సుల్లో జాగ్రత్తగా ప్రయాణించేలా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బంది మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ చంద్ర, పాఠశాల ఎచ్.ఎం రాధ పద్మజ ఉపాధ్యాయులు, శానిటేషన్ ఇంచార్జి మనోహర్ రెడ్డి, వైద్య సిబ్బంది ప్రియాంక, సుజీలీల, జ్యోతి, శశిరేఖ, సంతోషి, రాజ్యలక్ష్మి, ఆశాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్, కాయితి నరసింహులు, సంతోష్ బిరాదర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే మా ధ్యేయం



ఖైరతాబాద్,మేజర్ న్యూస్: జిహెచ్ఎంసిలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ సెర్ఫ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాల్ నర్సింగరావు, నాయకులు ఓం శంకర్ , కులకర్ణి అన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యా లయ%శీ% ఆవరణలో వారు మాట్లాడుతూ.. జిహెచ్ఎంసిలో ఉన్న ఉద్యో గులు ఎన్నో సమస్యలపై విపరీతంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అ న్నారు. నాలుగు నెలల్లో యూనియన్ ఎన్నికలు జరుగుతున్నందున అన్ని సర్కి లలో ఉన్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించామని అన్నారు. ఉద్యో గులకు ఎలాంటి సమస్యలు ఉన్న మా యూనియన్ లో తెలిపినట్లైతే వారి సమ స్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు ఈ సమావేశంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూములలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలి

**తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు బార్లు , పబ్ లలో తనిఖీలు చేపట్టడాన్ని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ స్వాగతించింది. గురువారం హైదరాబాద్, రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడారు... నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని... అందులో భాగంగా హెూటళ్లు , బార్లు , పబ్ లలో ప్రత్యేక టీమ్ లు డ్రైవ్ చేపడుతున్నారని పేర్కొన్నారు. తాము బార్ అండ్ రెస్టారెంట్ లలో ఫుడ్ ట్రేడ్ లైసెన్స్ లతో తగు జాగ్రత్తలు తీసుకొని , ఫుడ్ ను సప్లై చేస్తున్నామని అన్నారు. అయితే వైన్ షాపు లోని పర్మిట్ రూమ్ లలో ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ పర్మిట్ రూమ్ లలో విక్రయిస్తున్న తినుబండారాల శ్యాంపిల్స్ సేకరిస్తే , అవి



ఎంత ప్రమాదకరమో అర్థం అవుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని , పర్మిట్ రూమ్ లో కూడా రైడ్స్ నిర్వహించాలని దామోదర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమ్యకృష్ణ , రాజు గౌడ్ , నరసింహా గౌడ్ , వెంకన్న గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , కార్యదర్శులు పల్లె నరసింహా రావు, తిరుపతయ్య గౌడ్, మోహన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 1లక్ష 15 వేల ఎల్ఓసి అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## ఫ్యాషన్ షోతో ప్రారంభమైన మై గ్లామ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్




సోమాజిగూడ, మేజర్ న్యూస్: ఎప్పటి నుండో హైదరాబాదులోని ఫ్యాషన్ ప్రియులు ఎదురుచూస్తున్న మై గ్లామ్ ఎగ్జిబిషన్ హైదరాబాదులో శుక్రవారం 21 జూన్ నుండి శనివారం 22 జూన్ వరకూ రెండు రోజుల పాటూ నిర్వహించబడుతోంది. ఎంతో నైపుణ్యంతో ఎంపిక చేయబడిన హైదరాబాదు జ్యూయలరీ తయారుదారుల ద్వారా రూపుదిద్దుకొన్న జ్యూయలరీ తో పాటూ జాతీయంగా పేరు గడించిన ప్రముఖ ఫ్యాషన్ హవుస్ లు రూపొందించిన డిజైనర్ వేర్ మరియు సుందరంగా తీర్చిదిద్దబడిన చీరలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడి ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులో ఉంటాయనీ నిర్వాహకులు తెలిపారు.

ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే వారి కోసం

సంభ్రమపరిచే జ్యూయలరీ ఎంపిక చేసిన ప్రఖ్యాత జ్యూయలరీ తయారీదార్ల ద్వారా రూపొందించబడిన జ్యూయలరీ మరియు లగ్జరీ ఆభరణాలు డిజైనర్ వేర్ %–% పేరుగడించిన ఫ్యాషన్ డిజైనర్ల ద్వారా రూపొందించబడిన లేటెస్ట్ ఫ్యాషన్ వేర్ వినూత్నంగా రూపొందించబడిన చీరలు %–% మహిళలకు ప్రతి ఒక్క కార్యక్రమానికి సరిపడేలా తీర్చిదిద్దబడిన చీరలు

ఈ ఎగ్జిబిషన్ లో ప్రఖ్యాతి గడించిన ఫ్యాషన్ హవుస్ లైన దేవి పవిత్ర, నిక్కి జ్యూయలర్స్, ఇన్ఫినిట్ స్పార్కల్, లిటిల్ లూమ్ లోర్, ట్రెడిషనల్ టెంప్టేషన్, పియాంషీ కలెక్షన్ కలకత్తా, వస్త్రం లు పాల్గొంటున్నాయనీ వెల్లడించారు.

మహిళలకు ఎంతో ఆసక్తి కలిగించే ఈ ఎగ్జిబిషన్ నేటి సాయంత్రం పేరెన్నిక గలిగిన మాడల్స్ ద్వారా నిర్వహించబడిన ఫ్యాషన్ షో తో ప్రారంభమైంది. ఈ ఫ్యాషన్ షో ద్వారా ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడే ఫ్యాషన్ వేర్, జ్యూయలరీ లను మాడల్స్ చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు మిస్ సుచరిత మరియు మనోజ్ పట్వర్ధన్ లు మాట్లాడుతూ బంజారాహిల్స్ లోని సిటీ సెంట్రల్ మాల్ ప్రక్క లేన్ లేదా తాజ్ కృష్ణా హెూటల్ కు ఎదురు లేన్ లోని లేబల్స్ పాప్ అప్ స్పేస్ లో నిర్వహించబడుతున్న ఈ ప్రదర్శనను సందర్శించి ప్రదర్శితమవుతున్న ఫ్యాషన్ వేర్, జ్యూయలరీ ను స్వయంగా ఆస్వాదించవచ్చన్నారు. దేశ వ్యాప్తంగా ఎంతో పేరు గడించిన ఫ్యాషన్ లేబల్స్ పాల్గొంటున్న ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్ లో అన్ని రకములై సామాజిక కార్యక్రమాలకు నప్పే లగ్జరీ మరియు స్టైల్ తో కూడిన ఫ్యాషన్ ను కొనుగోలు చేసే అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర మంత్రుల సమక్షంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

**విజయారెడ్డి ఆధ్వర్యంలో రాజ్ భవన్ రోడ్ గవర్నమెంట్ హై స్కూల్ లో కార్యక్రమం**





హైదరాబాద్, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్ భవన్ రోడ్ గవర్నమెంట్ హై స్కూల్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ పి విజయ రెడ్డి ఆద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ లతో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యా దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**ఈనెల 25న తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-చామకూర రాజు**




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన “విద్యా దీక్ష” కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్, ఎల్ బి నగర్, మన్సురాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద ఆవిష్కరించారు. విద్యా దీక్ష జూన్ 25 మంగళవారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎల్బీనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా ఒకరోజు దీక్ష కార్యక్రమం నిర్వహించ తలబెట్టారు. కాబట్టి మేధావులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ విద్యా దీక్ష కార్యక్రమంలో పాల్గొని విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన గుణాత్మకమైన మార్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి గౌడ్, నవభారత్ నిర్మాణ సేవా పార్టీ నాయకులు కొండల్ గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఘోర శ్యాంసుందర్, పూలే యువజన సంఘం అధ్యక్షులు మేడిగా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘డా.భూక్య శ్వేత’ కు ‘ఏకా’పద్మ పురస్కారం ప్రదానం



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః ఆన్‌కాలజీ స్పెష లిస్టు డాక్టర్.భుక్య శ్వేతకు ఏకాపద్మ స్మారక పుర స్కారాన్ని ప్రదానం చే సారు. ఈ కార్యక్ర మాన్ని శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు లంకా వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి భాను ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ఐపీఎస్ రిటైర్డ్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, పొత్తూరి పవన్‌కుమార్, బైసదేవదాసు (నేటినిజం), డా.పీఎస్ దత్తాత్రేయ, పొత్తూరి జయలక్ష్మి (సాహితీ కిరణం), ఏకానాగరాజు రామమోహన్‌రావు,ఏకా వెంకట సంవర్ధిని అతిథులుగా హాజరయ్యారు. లంకా వెంకట సుబ్రహ్మణ్యం కవిగా స్నేహం పై పలు కవితలు రాయడమే గాక నగరంలోని ఎందరో కవుల ప్రతిభను గుర్తించి వెలుగులోకి తీసుకురావడం, సత్కరించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. సమాజసేవ, సాహిత్యాభిరుచి లంకావెంకట సుబ్రహ్మణ్యం అభిరుచి, దైవ అనుగ్రహమని ప్రశంసించారు.

# టీజీపీఎస్సి సూచనలను పాటించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్ర వాల్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 24 నుండి 29 వరకు జరుగనున్న టిజీపిఎస్సి గిరిజన సంక్షేమ శాఖ, ఎస్సీ అభివృద్ధి శాఖ మరియు బిసి అభివృద్ధి శాఖ గ్రేడ్ 1 గ్రేడ్ 2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, డైరెక్టర్ ఆఫ్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమంలో మార్టన్ గ్రేడ్ 1 గ్రేడ్ 2 మరియు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో లేడీ సూపరింటెండెంట్ ఉద్యోగాల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టీజీపిఎస్సీ సూచనలను తూచా తప్పకుండా అనుసరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగ్రవాల్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. సిబిఆర్టి పద్ధతిలో పరీక్ష నిర్వహణ ఉంటుందని, అభ్యర్థుల సౌకర్యం కోసం కమిషన్ వెబ్సైట్లో మాక్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఎచ్ టి టి పి ఎస్ ://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. డిఐ జి ఐ ఎ ఎల్ ఏం.కం:443//అనలైన్ అసెస్మెంట్/ఇండెక్స్.ఎచ్ టి ఎం ఎల్?122 డాట్ డాట్ ఏం 2 ద్వారా మార్క్ టెస్ట్ లో పాల్గొనాలని సూచించారు. పరీక్ష కన్నా 3 రోజులు ముందే టీజీపీఎస్సీ వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం సెషన్ లో పరీక్ష 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రం గేట్లు దర్శించి అభ్యర్థులను లోపలికి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం సెక్షన్ ఎగ్జామ్ 2:30 గంటలనుండి నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అభ్యర్థులను మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని



తెలిపారు. అభ్యర్థుల తమ వెంట ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అదేవిధంగా మెహెంది, ఇంక్, టాటూస్ లాంటివి వేసుకోవద్దని తెలిపారు. పరీక్షలో స్క్రైబ్స్ సహాయం తీసుకునే దివ్యాంగ అభ్యర్థులు తమ వెంట సదరం సర్టిఫికెట్ / అపెండెక్స్ 3 ని పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కు పరీక్ష రోజు అందజేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాన్ని గుర్తించడంలో ఇబ్బంది పడకుండా ఒక్కరోజు ముందుగానే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చి చూసుకోవాలని తెలిపారు.

# అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ నరేష్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ లక్ష్మక్క పల్లి ఆర్వీఎం ఆసుపత్రిలో గురువారం రోజున చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి నెగిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ నరేష్, వెంటనే స్పందించి ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాధితురాలు యొక్క కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 94 మంది రక్తదానం చేయడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు.

# నులిపురుగుల మాత్రల పంపిణీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులి పురుగులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, తల్లిదండ్రులు 19 ఏళ్ల లోపు పిల్లలందరికి, కిశోరబాలికలకు తప్పకుండా నులిపురుగుల మాత్రలను వేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైద్యురాలు వేదశ్రీ, సీనియర్ నాయకులు సురేందర్రెడ్డి, మధు, నారాగౌడ్ లు అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాణి,ఎంపీటిసి వీణసుభాష్ గౌడ్, దాచ సంగమేశ్వర్, వైద్య సిబ్బంది సాయిలు, వెంకటేశం తదితరులున్నారు.

# విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట..

## పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం కృషి చేయాలి

## ఎంపీటీసీలను సన్మానించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : విద్య వైద్య రంగాలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు... గురువారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాల మౌలిక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు.. పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.. అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని సూచించారు.. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు.. గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల పలు పనులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి అన్నారు.. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.. ఉపాధి హామీ పథకంలో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చని.. అధికారులు గ్రామాలలో గ్రామసభలు పెట్టి రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉన్న పనుల వివరాలను వివరించాలన్నారు.. చివరి స్థాయిలో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వాటిని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. మరోసారి విద్యుత్ శాఖ అధికారులతో.. ఉపాధి హామీ పథకం అధికారులతో రివ్యూ సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.. వర్షం పడిన ప్రతి సమయంలో ఆయా గ్రామాలలో విద్యుత్ ఉండడం లేదని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.. గ్రామాలలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో చిన్న చిన్న పనులను పూర్తి చేసుకోవడానికి మండల పరిషత్ ఫండ్ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఎంపీడీవో కు సూచించారు..

### ఎంపీటీసీలను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే...

ఐదు సంవత్సరాల సమయంలో చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పెద్ద శంకరంపేట మండల ఎంపీటీసీలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ప్రజల మధ్యన ఉంటూనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. తాసిల్దార్ గ్రేసీ బాయ్.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. ఎంపీటీసీలు.. నాయకులు వీణ సుభాష్ గౌడ్.. కోణం అనిత విట్టల్.. రామావత్ రాజు.. కలాలి సురేష్ గౌడ్. రాయిని మధు. ఆర్యన్ సంతోష్ . సురేందర్ రెడ్డి.. నారా గౌడ్. దాచ సంగమేశ్వర్.. కుంట్ల రాములు.. ఆకుల శ్రీనివాస్ కుంట్ల శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల పాపన్నపేట్ యందు విద్యార్థులకు నాణ్యమైన విద్య ను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం తెలుగు అకాడమీ సంబంధించి విలువైన పుస్తకాలు పంపించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్. అఊ నర్సింలు తెలిపారు ఈరోజు ఆ ఉచిత పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ పుస్తకాలు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందాని , వీటిని ఉపోయోగించుకొని అత్యధిక మార్కులతో విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఫస్ట్ ఇయర్ అడ్మిషన్స్ జరుగుతున్నాయి కావున నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నము కావున అడ్మిషన్ కానీ త్వరగా అడ్మిషన్ పొందగలరని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో లైబ్రరీన్ బాగ్యాలక్ష్మి ,అధ్యాపకులు జూలకంటి శ్రీనివాస్ , సంతోష్ , ప్రవీణ్ కుమార్, రమేష్ , సంధ్య రాణి , అద్యపాకేత బృందం రాజు. జగదీశ్ నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ మండల మైనార్టీ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు

రైకోడ్ మేజర్ న్యూస్ : బక్రీద్ ఈదుల్ ఆదా పండుగ సందర్భంగా మండలంలోని సింగీతం గ్రామం మైనార్టీ నాయకులు ఎంపీసురేష్ కుమార్ షెట్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఇటీవల గెలిచిన భారీ మెజార్టీతో గెలిచిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు

ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుల మహమ్మద్ సుల్తాన్, యూత్ అధ్యక్షులు మొహమ్మద్ మోహిన్, జహంగీర్, షేక్ మంజూరు, పట్నం ఖాజామియా

# పార్టీలు మారే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలా?

- ఉద్యమకారులను అణిచివేసి ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేశారు
- అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా అంటారు
- మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్‌ను కలుస్తానంటారు
- తిరిగి టిడిపిలోకి వెళ్తారా మిత్రపక్షమైన బిజెపిలోకి వెళ్తారా
- ప్రజలకు బహిర్గతం చేయాలి
- అభివృద్ధి ఎక్కడ ఆగిందో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బహిర్గతం చేయాలి
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించిన నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ లో చేరిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేస్తూ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ చేసి అధికారులను బెదిరించే విధంగా (బ్లాక్ మెయిల్) వ్యవహరించడం సరికాదన్నారు. రివ్యూ మీటింగ్ ని నిర్వహిస్తే జోనల్ కార్యాలయంలో గతంలో నిర్వహించలేదా అసలు క్యాంప్ కార్యాలయం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రివ్యూ మీటింగ్స్ పూర్తయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసం తనకంటే చిన్నవాడైన సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎంపి ఈటల రాజేందర్ ను సైతం కలుస్తానని ప్రకటించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి మూడు నెలలుగా కుంటుబడిపోయిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకు పైగా ప్రభుత్వ నిధులు కేటాయింపులు జరుపకూడదనే విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపిలో చేరుతారా ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరుతారా అనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని ఆ విషయాన్ని బహిర్గతం చేయాలని శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులను పిలిపించుకొని ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధిపై తన ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# మలబార్‌లో మగువల మనసు దోచే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ప్రారంభం



**ఈనెల 20 నుంచి 23 వరకు ప్రదర్శన**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను "ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో " పేరిట హిమాయత్ నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహిస్తుంది. గురువారం ప్రముఖ మోడల్స్ , వినియోగదారుల చేత ఆభరణాల ప్రదర్శన ను షో రూమ్ వారు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో అంతులేని ఆకర్షణతో మగువల మనసు దోచే విధంగా కళాత్మక ధోరణిలో ఆకట్టుకున్నాయి. వీరి వద్ద మైన్ పేరుతో వజ్రాభరణాలు, ఏరా పేరుతో అన్కట్ డైమండ్ జ్యువలరీ, జాతి రత్నాభరణాలు కలిగిన ప్రేష్యా, హస్తకళ నైపుణ్యంతో తయారైన ఎత్నిక్స్ ఆభరణాలు, పిల్లల కోసం స్టార్ లెట్ ఆభరణాలు, మధ్య వయస్సు వారికోసం జోల్ ఆభరణాలు, భారతీయ ప్రాచీన సాంప్రదాయం ఉట్టిపడేలా డివైన్ ఆభరణాలు మలబార్ షో రూమ్ లో అందుబాటులో ఉన్నాయి.ఈ ఆభరణాలన్నీ జాతీయ అంతర్జాతీయ సంస్థలచే ధృవీకరించబడి ఉన్నాయి. 28 దశల్లో నాణ్యత పరీక్షలను పూర్తిచేసి అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. కొన్న ఆభరణాలపై జీవితకాల



నిర్వహణ, ఏడాది పాటు ఉచిత భీమా, మరియు బై బ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది.. కనుక వినియోగదారులు శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ లో ఆభరణాలను కొని ఆనందంగా ఉండవచ్చునని వారు తెలిపారు. కేరళ రాష్ట్రంలో 1993 వ సంవత్సరములో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ షో రూమ్ నేటికీ ప్రపంచవ్యాప్తంగా 350 కు పైగా షో రూమ్లు 14 హోల్సేల్ యూనిటను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో ఆరో స్థానంలో నిలిచింది. డెలాయి ట్ వారి గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది. ఈనెల 20 నుంచి హిమాయత్ నగర్ మలబార్ గోల్డ్ మరియు డైమండ్ షో రూమ్ లో జరిగే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో లో వినియోగదారులు శ్రేయోభిలాషులు పాల్గొనాలని కొరారు. తమకు నచ్చిన ఆభరణాలను సొంతం చేసుకోని తమ నుంచి గొప్ప నమ్మకాన్ని సొంతం చేసుకోవాలని షోరూమ్ మేనేజర్ , ఇతర నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.


# యోగాతో మానవునికి సంపూర్ణ ఆరోగ్యం

## 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రత్యేకం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : పూర్వకాలంలో మానవులు ప్రకృతి పరంగా లభించే ఆహారం పదార్థలను తినడం, శ్రమించి పని చెయ్యడం, వల్ల శారీరకంగా, మానసికంగా ఆనందంగా బ్రతికేశారు.. వ్యవసాయం ప్రధానవృత్తి గా జీవిస్తూ పంటపోలాల్లో ఎరువులుగా పశువుల పేడ, ప్రకృతి పరంగా లభించే ఆకులు, ఆలములు వేసి పండించేవారు. మనిషి పెరుగుతున్నకొలది నూతన వ్యవసాయ పద్ధతులల్లో అధిక దిగుబడే లక్ష్యంగా, రకరకాల రసాయన ఎరువులు వాడుతూ పండిస్తున్న ఆహారం పదార్థాలను తినడం వల్ల మనిషి అనేక రోగాలభారిన పడి క్రుంగి కృషించి పోతున్నాడు. ఎటు చూసిన కల్తీ, కల్తీ లేని వ్యాపారం లేదంటే అతిషయోక్తి కాదు. ఎలాంటి రోగభాధలు లేకుండా మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కల్తీ లేని, సేంద్రియ ఎరువులద్వారా పండించిన ఆహారం పదార్థలను మాత్రమే తీసుకోవాలి. రోజంతా ఆఫీస్ లల్లో కూర్చొని పనిచేస్తూ, మానసిక ఒత్తిడులకు లోనవుతూ ఏమాత్రం ప్రశాంతత లేని జీవితాన్ని గడుపుతున్న ఈ యాంత్రిక జీవితంలో ఒత్తిడులను ఎదురుకుంటూ ప్రశాంతంగా జీవితం గడపాలంటే రోజూ ఒక గంట కేటాయించుకొని ఉదయమే లేచి కాళకృత్యాలు తీర్చుకొని యోగా చెయ్యడం వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుంది., శారీరకంగా అన్ని అవయవాలు చక్కగా పనిచేస్తాయి. యోగాలో అనేక రకాల ఆసనాలు శరీరం లోని ఒక్కొక్క అవయవానికి కదలికలనిస్తూ సరైన రీతిలో లో రక్త ప్రసారణ జరిగేవిధంగా తోడ్పాడతాయి. జీర్ణశక్తి ని పెంచు చుతాయ్. రోగానిరోధక శక్తి పెరుగుతుంది. మెదడు చురుకుగా పని చేస్తుంది. యోగ అనేది అనాదిగా మానవ జీవితంలో భాగంగా ఉండాలి అని ఋషులు,ఆచరించి మనకు అంకితం చేసిన విద్య. యోగ మన దైనందిన జీవితం లో ఒక బాగమై పోవాలనే తపనతో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు.యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవడానికి ముందు సెప్టెంబర్ 27,2011 న యు. ఎన్. అసెంబ్లీ లో మోదీ తనప్రసంగంలో యోగాను ప్రపంచవ్యాప్తంగా జరుకొనేందుకు చేసినా సూచనలను 177దేశాలు ఆమోధించి జూన్ 21,215 ను మొదటి అంతర్జాతియ్య దినోత్సవంగా జరుపకోవడం జరిగింది. యోగా అనేది ప్రపంచానికి భారత దేశం యొక్క పురాతన సాంప్రదాయ బహుమతి. ఇది మనస్సు, శరీరం,ఐకమత్యం ఆలోచన, చర్య, నిగ్రహం నెరవేర్పు మనిషి, ప్రకృతి మధ్య సామార్థ్యం ఆరోగ్యానికి సమగ్ర విధానం. శ్రేయస్సు అనేది వ్యాయామం గూర్చి కాదు, మనిషి జీవన శైలిని మార్చడం ద్వారా మనిషిలోని ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడం ద్వారా అంతర్జాతీయ దినోత్సవాన్ని స్వీకరించడానికి ఇది దోహద పడుతుంది.10, అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నేడు నిజామ్ కళాశాల మైదాణం గుంఫొండ్రి లో తెల్లవారు జామున 5 గంటల 30 నిమిషాలకు యోగా దినోత్సవం లో పాల్గొనేందుకు బొగ్గు మరియు ఘనుల శాఖ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, హొమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లు హాజరు కానున్నందున వ్వార్డు బీజేపీ నాయకులు అందరు హాజరు కావాలని, ఈ కార్యక్రమం యోగా శిక్షకురాలు బీజేపీ నాయకురాలు అనంతలాక్షిమి నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా యోగా చెయ్యండి -సంపూర్ణ ఆరోగ్యం తో జీవించండి.

# షావోమీ 14 సీవీ మరో కొత్త 5జీ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసిన సినీనటి వర్షిణి







సిటీ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సంస్థ సెల్ బే గురువారం తమ గచ్చిబౌలి షో రూమ్ లో షావోమీ సరికొత్త 5జీ హ్యాండ్సెట్ షావోమీ 14 సీవీ' ను టాలీవుడ్ నటి యాంకర్ వర్షిణి చేతులమీదుగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నటి వర్షిణి మాట్లాడుతూ (తెలంగాణలో అత్యంత నమకమైన సంస్థ సెల్ బే వారి షోరూమ్ లో షావోమీ 14 సీవీ'లాంచ్ చెయ్యడం చాల సంతోషంగా ఉందీ అన్నారు. ఉత్తమమైన ప్రొడక్ట్స్, సర్వీసెస్ అందిస్తున్న సెల్ బే మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు ,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సెల్ బే ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ సోమా నాగరాజు మాట్లాడుతూ ,తమ సంస్థ సెల్ బే ఎల్లప్పుడూ తమ కస్టమర్స్ కు సరికొత్త ప్రొడక్ట్స్ అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు 'షావోమీ 14 సీవీ' లాంచ్ చేశామన్నారు . కార్యక్రమం లో పాల్గొన్న కునాల్ అగర్వాల్ (సీనియర్ డైరెక్టర్, సేల్స్ షియోమీ ఇండియా డిప్యూటీ హెడ్),మల్లికార్జున రావు (డైరెక్టర్ ఛానల్ సేల్స్, షియోమి ఇండియా), మిస్టర్ సాజు రత్నం (హెడ్ ఆర్గనైజ్ట్ (ట్రేడ్ ఛానల్, షియోమీ ఇండియా), మిస్టర్ సయ్యద్ అన్వర్, జోనల్ హెడ్( ఏపీ,తెలంగాణ) షావోమీ ఇండియా, మొహమ్మద్ ఇస్తేకర్(ఆర్గనైజ్ ట్రేడ్ కోసం నేషనల్ రిటైల్ మార్కెటింగ్ మేనేజర్) లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెల్ బే సిబ్బంది పాల్గొని సందడి చేశారు.

# కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి. శశిధరన్‌తో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డా వకుళాభరణం భేటీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ బీసీ కమిషన్ మిక్కిలి క్రియాశీలంగా పని చేస్తుందని, ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడంలో ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, సభ్యుల కృషికి కితాబు ఇచ్చారు కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శశిధరన్ గురువారం నాడు తిరువనంతపురం, వెల్లాయంబలం కౌడియార్, అయ్యన్ కలి భవన్ లో గల కేరళ బీసీ కమిషన్ కార్యాలయంలో డా%××% వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మర్యాదపూర్వకంగా జస్టిస్ శశిధరన్ ను కలిశారు. ఈ సందర్భంగా కేరళ ఛైర్మన్, డా%××% వకుళాభరణం ను శాలువాతో సన్మానించారు, ఆ రాష్ట్ర కమిషన్ పలు నివేదికల ప్రతులను అందజేశారు. వారిరువురు సుమారు 2 గంటల పాటు సమావేశమయ్యారు. ఈ భేటీ లో అక్కడి కమిషన్ సభ్యుడు డా%××% ఎ. వి. జార్జ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ సంక్షేమ పథకాలు, విధులు, నిధుల గురించి డా%××% వకుళాభరణం వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల శాతంను స్థిరీకరించడానికి డెడికేటెడ్ కమిషన్ గా తాము చేస్తున్న పనిని ఆయనకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక కుల సర్వే అంశంపై సుదీర్ఘంగా చర్చించు కున్నారు. తెలంగాణ లో ఎక్కడా లేని విధంగా పథకాలు కొనసాగుతుండడం పట్ల కేరళ ఛైర్మన్ అభినందించారు. ఈ నేపథ్యంగా తెలంగాణ బీసీ కమిషన్ల నివేదికలు, వివిధ పథకాల ప్రభుత్వ ఉత్తర్వులు , ప్రస్తుత బీసీ కమిషన్ కార్యాచరణ ప్రణాళిక మున్నగునవి డా%××% వకుళాభరణం, కేరళ ఛైర్మన్ కు అందజేశారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంపూర్ణ సహకారం వల్లనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా చేపట్టగల్గుతున్నట్లు డా%××% వకుళాభరణం, శశిధరన్ దృష్టికి తెచ్చారు.

# అందానికి ఆరోగ్యానికి యోగ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: నేటి పోటీ ప్రపంచంతో పరుగులు పెడుతూ యాంత్రిక జీవనం సాగిస్తూ మానవులు ఆరోగ్యం గురించి పట్టించుకోవటం లేదు. ముఖ్యంగా నేటి విద్యార్థులు ,యువత ,ఉద్యోగులు. చదువు ,పనిలోని ఒత్తిడితో ,ఆశలు ఆశయాలను సాధించే ప్రయత్నంలో చాలా మానసిక అశాంతికి లోనవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం నేడు లక్షల మంది డిప్రెషన్ ,ఆంగ్జైటీ లాంటి మానసిక వ్యాధులతో సతమతమవుతున్నారు. దీనికి కారణం ఒత్తిడి .వయసుతో నిమిత్తం లేకుండా ఈ ఒత్తిడి వలన బీపీ ,షుగర్ ,గుండె సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు .

పాఠశాలలకు ,ఉద్యోగాలకు గంటల తరబడి ప్రయాణాలు చేయటం వలన వెన్నెముక సంబంధ వ్యాధులు ,ఎముకలకు ,కీళ్ళకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి .శారీరక కదలికలు లేకుండా నిరంతరం కంప్యూటర్ల ముందు కూర్చొని చేసే ఉద్యోగాల వల్ల స్థూలకాయం వంటి సమస్యలు ,వృత్తిరీత్యా ఆలస్యంగా నిద్రపోయి సూర్యోదయం తర్వాత మేలుకోవటం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి .ముఖ్యంగా ఆహారపు అలవాట్లు ,కాలుష్య వాతావరణం వలన ,అనేక కారణాలవల్ల హార్మోన్ల మార్పులు ,సంతానలేమి ప్రధాన సమస్యలు అయ్యాయి. ఒత్తిడి ,ఆశయ సాధనలో విఫలం అవడం ,విచ్చలవిడి ప్రవర్తన వలన యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారు.అత్యంత ప్రధానమైనది నేటి కాలంలో పిల్లల పెంపకం అనేది తల్లిదండ్రులకు అగ్నిపరీక్షగా మారినది. పై అన్ని సమస్యలకు యోగ చక్కని పరిష్కార మార్గం అని పరిశోధనలలో తేలినది.

యమ , నియమ ,ఆసన, ప్రాణాయామ ,ప్రత్యాహార ,ధారణ ,ధ్యాన ,సమాధి అనే ఎనిమిది అంగాలతో కూడిన యోగాను అష్టాంగ యోగా అంటారు. అహింస ,సత్యం ,దొంగతనం చేయకుండుట, పరస్త్రీల పట్ల మాతృభావన కలిగి ఉండుట ఇవి 'యమ' అనే యోగ ద్వారా సాధ్యపడేవి . శుచి,సంతోషం, స్వాధ్యాయం ( సేల్ఫ్ ఎడ్యుకేషన్ )మొదలైనవి 'నియమ' అనే యోగ వలన అలవాడే లక్షణాలు. చిన్ననాటి నుండి యమ ,నియమ అనే యోగాభ్యాసం వలన ముఖ్యంగా విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ప్రయోజకులవుతారు.పలు విధాలైన శారీరక రుగ్మతలను ఆసనాల ద్వారా తొలగించుకోవచ్చు .ఉదాహరణకు బాలాసన ,సుఖాసనం,శవాసనాల ద్వారా బీపీని అరికట్టవచ్చు.

వక్రాసన, హలాసన,అర్ధ మత్స్యేంద్రాసనాల ద్వారా డయాబెటిస్ ను అదుపులో ఉంచవచ్చు .భుజంగాసనం ,సేతుబంధాసన, ఉష్ట్రాసనాల ద్వారా కపాలభాతి ,ఉజ్జాయి ప్రాణాయామాల ద్వారా హార్మోనల్ ఇన్బాలన్స్ను తొలగించవచ్చు. త్రికోణాసన ,సేతుబంధాసన, భుజంగాసనాల ద్వారా వెన్నెముక సంబంధ వ్యాధులను రూపుమాపవచ్చు .నావాసన, ధనురాసన,త్రికోణాసనాల ద్వారా కపాలభాతి,బస్త్రిక ప్రాణాయామాల ద్వారా స్థూలకాయం అదుపు చేయవచ్చు. పశ్చిమఉత్థానాసన,



ధనురాసన, అపానాసన, పవనముక్తాసన ,హలాసనాల ద్వారా ప్రాణాయామం ద్వారా గ్యాస్ట్రిక్ సమస్యలను నిర్మూలించవచ్చు.

పాదహస్తాసన, బద్ధకోణాసన, సేతుబంధాసన ,సూర్య నమస్కారాలు ప్రాణాయామాలు సంతానోత్పత్తికి చక్కని మార్గాలు.శ్వాసను అదుపు చేయడాన్ని ప్రాణాయామం అంటారు. ఎక్కువసార్లు ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా కుక్క 12 సంవత్సరాల వరకు మాత్రమే జీవిస్తుంది. సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా అనగా నిమిషానికి 12 నుండి 20 సార్లు ఈ ప్రక్రియ జరగటం ద్వారా మనిషి వంద సంవత్సరాల వరకు జీవించగలుగుతాడు అదే తాబేలు నిమిషానికి నాలుగు సార్లు మాత్రమే శ్వాసను తీసుకొని వదులుతుంది కాబట్టి 200 సంవత్సరాల వరకు జీవిస్తుంది. ప్రాణాయామం చేయటం ద్వారా మన ఊపిరితిత్తుల సామర్థ్యం చాలా రెట్లు పెరుగుతుంది. సాధారణంగా మనిషి 50 శాతం వరకే ఊపిరితిత్తులను వినియోగించుకుంటాడు . ప్రాణాయామం వలన ఊపిరితిత్తులలోని లోబ్స్ అన్ని తెరచుకొని 100% శక్తివంతంగా పనిచేస్తాయి.కాబట్టి ప్రాణాయామం ద్వారా చక్కని ఆరోగ్యమే కాదు ఆయుష్షు కూడా పెరుగుతుంది .అందుకే మన ఋషులు ప్రాణాయామంతో కూడిన తపస్సు చేయటం వలన వందల సంవత్సరాలు జీవించగలిగారని తెలుస్తుంది. ప్రత్యాహారం అనే యోగ



సాధన ద్వారా ఇంద్రియ నిగ్రహాన్ని పొంది వ్యసనాల బారిన పడకుండా ఉండవచ్చు. ధారణ , ధ్యాన అనే యోగ సాధన ద్వారా మానసిక బలాన్ని ,బుద్ధి కుశలతను ,ఏకాగ్రతను పెంచుకోవచ్చు. అందంగా ఉండాలని అందరూ కోరుకుంటారు .సర్వాంగాసనం, శీర్షాసనాల ద్వారా ముఖం తల భాగాలకు చక్కగా రక్తప్రసరణ జరిగి ముడతలు లేని ముఖ సౌందర్యం ,చక్కని కురులతో అందంగా ఉండవచ్చు.ఆనందంగా ఉండాలని కూడా అందరూ ఆరాటపడుతుంటారు .ఆనందమయ జీవితాన్ని గడపడానికి యోగ చక్కని మార్గదర్శకం. అష్టాంగ యోగ ద్వారా ఆనందం మన సొంతం. ఆనంద బాలసనం ,నటరాజాసనం వంటివి మన మెదడులో ఉత్పత్తి అయ్యే ఆనందకారకాలైన డోపమైన్ సరోటోనిన్ లాంటి కెమికల్స్ను విడుదల చేస్తాయి .అన్ని సమస్యలకు మన మనసే ప్రధాన కారణం. యోగా మన మనసును క్రమబద్ధీకరించి ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. కావున ప్రతి ఒక్కరూ చక్కని గురువు సమక్షంలో యోగాభ్యాసం చేయండి అష్టాంగయోగాభ్యాసం వలన అందాన్ని, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఆయుష్షును మీ సొంతం చేసుకోండి.

**రామకకళ్యాణి**
యోగ ఇన్స్ట్రక్టర్. ఎమ్ ఏ తెలుగు... ఎమ్ ఏ సంస్కృత్
ఫోన్: 9440038099

# కొత్త ఎత్తులను జయించిన నలుగురు తెలంగాణా యువ అధిరోహకులు



హైదరాబాద్: మేజర్ న్యూస్: ప్రముఖ పర్వతారోహకుడు సత్యరూప్ సిద్ధాంతా, రాంచీకి చెందిన %×%3 ఫౌండేషన్ నేతృత్వంలోని మార్గదర్శక అడ్వెంచర్ కంపెనీ విజేతలు, అచీవర్స్ నాలుగు రోజుల యువ యాత్రను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ యాత్రలో తెలంగాణకు చెందిన నలుగురు ధైర్యవంతులైన యువ సాహసికులు ఉల్లాసకరమైన ప్రయాణాన్ని ప్రారంభించారు, అధిక ఎత్తులో ఉన్న యాత్రలలో యువత ప్రమేయం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. ఈ యాత్రలో నలుగురు ప్రతిభావంతులైన మరియు దృఢమైన యువ అన్వేషకులు ఉన్నారు. తెలంగాణకు చెందిన లట్టుపల్లి లలిత్యా రెడ్డి, షామిన్ రమేష్ క్యాతం, లట్టుపల్లి శ్రీహన్ రెడ్డి, గోలీ ప్రీతం, , ముంబైకి చెందిన జాన్వీ మంత్రి, ,రియా శ్రీధర్ 11-16 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. సత్యరూప్ సిద్ధాంతా, అతని బృందం అందించిన సమగ్ర భద్రతా చర్యలు మరియు నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా ఈ యువకులు సాహసయాత్ర యొక్క సవాళ్లను ఎదుర్కోవడంలో అద్భుతమైన ధైర్యం, స్థితిస్థాపకతను ప్రదర్శించారు. భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడానికి, హెలికాప్టర్ తరలింపు సేవలతో సహా సమగ్ర బీమా కవరేజ్ ఏర్పాటు చేయబడింది. యాత్ర బృందం వారి స్వంత ఆక్సిజన్ సరఫరాలను తీసుకువెళ్లింది మరియు ప్రయాణంలో ఏదైనా వైద్య అవసరాలను తీర్చడానికి ఒక వైద్యుడిని కాల్ చేసింది. ఈ చర్యలు దానిలో పాల్గొనేవారి భద్రత మరియు శ్రేయస్సు పట్ల కంపెనీ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. దార్శనిక వ్యవస్థాపకుడు సత్యరూప్ సిద్ధాంత, యువ అన్వేషకులపై తన గర్వాన్ని వ్యక్తం చేశారు: "యువ మనస్సులలో సాహసోపేత స్ఫూర్తిని పెంపొందించాలని మేము నమ్ముతున్నాము. ఈ యాత్ర మా యువత యొక్క సామర్థ్యానికి మరియు సంకల్పానికి సరైన ఉదాహరణ. లట్టుపల్లి లలిత్య రెడ్డి, షామిన్ రమేష్ క్యాతం , లట్టుపల్లి శ్రీహన్ రెడ్డి, గోలి ప్రీతమ్ అసాధారణమైన గ్రిట్ మరియు అభిరుచిని కనబరిచారు.

# యూకే జ్యోతిష్య శాస్త్ర సదస్సుకు డాక్టర్ వేణుగోపాలరావు వీరమనేనికి ఆహ్వానం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రోలాజికల్ అసోసియేషన్ (యూకే) ఆధ్వర్యంలో యూకేలోని బర్మింగ్‌హామ్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 56వ వార్షిక జ్యోతిష్య శాస్త్ర సంఘం సదస్సులో భారతీయ జ్యోతిష్యంపై ఉపన్యాసం ఇవ్వడానికి ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితులు డాక్టర్ వేణుగోపాలరావు వీరమేనని ని ఆహ్వానించారు. ఈ సదస్సు ఆగస్టులో జరగనుంది. ప్రపంచంలోని 120 పైగా దేశాల నుంచి 300 మంది ప్రముఖ జ్యోతిష్యులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. 1969 నుంచి ఈ సదస్సులు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ సదస్సులో అనేక అధునాతన అంశాలపై చర్చించనున్నారు. ఔషధం, వాస్తుశిల్పం, వాతావరణం, ఆర్థిక మార్కెట్‌పై ప్రభావం చూపే సూర్యుని క్షీణత ఉంటాయి. భూకంపాలలో కీలక పాత్ర పోషించే చంద్రుని క్షీణత, గ్రహశకలాల అన్‌టాప్డ్, జ్యోతిషశాస్త్ర అభ్యాసం, ఔచిత్యం, చార్ట్‌లు, వ్యక్తుల జీవితాలపై జ్యోతిష్యుల ప్రాముఖ్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

డాక్టర్ వీఆర్ వీరమనేని గురించి డాక్టర్ వేణుగోపాలరావు వీరమనేని కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేసిన ఫార్మా సైంటిస్ట్. జ్యోతిష్యంపై చాలా ఆసక్తిని కలిగి ఉండేవారు. చిన్నతనం నుంచి ఎంతో మక్కువగా అభ్యసించేవారు. పరిశోధనా శాస్త్రవేత్తగా కెరీర్‌కు సమాంతరంగా..జ్యోతిష్యం, వాస్తుపై అధ్యయనం, విస్తృత పరిశోధనలు నిర్వహించారు. ఈ విధంగా రెండింటిపైనా పట్టు సాధించారు. ఈ కృషి ఆయన మరో రెండు పీహెచ్‌డీలు సంపాదించడానికి మార్గనిర్దేశం చేసింది. ఒకటి జ్యోతిష్య శాస్త్రంలో, మరొకటి వాస్తు శాస్త్రంలో.. ఒక వ్యక్తి మూడు డాక్టరేట్‌లను కలిగి ఉన్న అరుదైన ఘనతను కూడా సాధించారు. ఈ రెండు శాస్త్రాలను అభ్యసించడంలో ఆయన అవలంబించే శాస్త్రీయ విధానం ప్రజాదరణ పొందింది. సమాజంలోని అన్ని స్థాయిల నుంచి అనేక మంది పోషకులను సంపాదించింది. ఇది ఆయన పూర్తి సమయం జ్యోతిష్యం, వాస్తు కోసం కేటాయించడానికి దారితీసింది. డాక్టర్ వీరమనేని 50కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు, బిరుదులు పొందారు. జ్యోతిష్య సంఘం గురించి జ్యోతిష్య సంఘం గత ఆరు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్యోతిష్కులను ఒకచోట చేర్చి జ్యోతిష్యాన్ని అందిస్తుంది. అసోసియేషన్ జ్యోతిష్యాన్ని ప్రచారం చేయడానికి విస్తృతంగా కృషి చేస్తుంది. ది ఆస్ట్రోలాజికల్ అసోసియేషన్ హోస్ట్ చేసే వార్షిక కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్యోతిష్య శాస్త్రానికి చెందిన అనేక శాఖల నిపుణులను ఒకచోట చేర్చుతుంది. ఈ వేదిక జ్యోతిష్కులకు, ప్రారంభకులకు లేదా నిపుణులకు, పనిని పంచుకోవడానికి, నైపుణ్యాన్ని విస్తరించడానికి ఒక ప్రత్యేక అవకాశంగా ఉపయోగపడుతుంది.

# నులి పురుగులతో బాల్యాన్ని నలిగిపోనివ్వకండి

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సెయింట్ జోసెఫ్ స్కూల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరై మాట్లాడారు... పిల్లలలో నులి పురుగులు ప్రధానంగా వారి ఎదుగుదలను ప్రభావితం చేస్తాయని అన్నారు. ప్రధానంగా చిన్నారులు చేతులను శుభ్రపరచుకోకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. వారి దేహంలో ఇవి పెరుగుతూ తిన్న పోషకాలను హరించి వేస్తాయన్నారు. రక్తహీనత ప్రధాన కారణంగా కనిపిస్తుందన్నారు. కనుక తల్లిదండ్రులు పిల్లల విషయంలో పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవంలో వైద్యులు, ఉపాధ్యాయులు చెప్పేటువంటి ఆరోగ్య సూత్రాలను విద్యార్థులు తప్పక పాటించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా మందులను కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెబెకా విలియమ్సన్, ప్రైమరీ హెల్త్ నర్స్ యేసులత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్ స్వప్న, స్కూల్ ఇంచార్జ్ వై వి రెడ్డి, నాయకులు మహేష్, జగదీష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు కల్తీ చేస్తే కఠినచర్యలు తప్పవు

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి లోని ఫసల్వాడి ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్ నందు వున్న ప్రైవేట్ హాస్టల్లను, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ బృందం - మొబైల్ బృందం తో అకస్మిత తనికీలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ నిర్వహించారు . నాసిరకం ఆహార పదర్థాలను, తారీకు ముగిసిన ఆహార పదార్థాల ను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్ళు, రెస్టారెంట్లు,బేకరీలు ,ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు .ఈ సందర్భముగా ఆయన వారు మాట్లాడుతూ గౌరవనీయులైన ఆరోగ్య శాఖ మంత్రి, కమిషనర్ ఫుడ్ సేఫ్టీ - జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ నిబంధనలప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ కళాశాల సమీపంలోని ఫసల్వాడిలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్సో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందం సాయి మణికంఠ బాలికల వసతి గృహం, ప్రైవేట్ హాస్టళ్లను తనిఖీలు నిర్వహించగా. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ ప్రముఖ ప్రదేశంలో ప్రదర్శించబడలేదు. వంటగది ప్రాంగణంలో ఈగలు వుండటం, మైదా పిండి లో బ్లాక్ బగ్స్(లక పురుగులు) వుండటం ,వంటగది ఆవరణ అపరిశుభ్రతగా వుండటం.కూరగాయలు నిల్వ చేసే ప్రదేశంలో సాలెపురుగులు వుండటం, డస్ట్బిన్లు తెరవబడివుండటం, తెగులు నియంత్రణ నిర్వహణ, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ రికార్డ్లు లేకపోవడం, త్రాగునీటి పీహెచ్ పరిమితికి మించి వుండటం గమనించడం జరిగిందని తెలిపారు .ఆశిష్ బాయ్స్ హాస్టల్ హాస్టల్లో తనికీలు నిర్వహించగా వంటగది ప్రాంతంలో ఈగలు వుండటం, వంటగది అపరిశుభ్రంగా వుండటం, కిచెన్ ఫ్లోర్ టైల్స్ విరిగిపోయి వుండటం గమనించారు, ఆవాల పొడి ప్యాకెట్లు రూ.245/-ల గడువు ముగిసినట్లు గుర్తించి వాటిని విస్మరించారు. ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్ క్యాప్స్ మరియు అప్రాన్లు దరించి వుండకపోవటం, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ రికార్డ్లు లేకపోవటం, 2000/- విలువైన లేబుల్ లేని కసూర్ మేతి, గణేష్ జీడిపప్పు మరియు 300/- విలువైన సీల్డ్ ప్యాకెట్లలో లేబుల్ లేని సెమి ప్రిపేర్ చపాతీలు వుండటం గమనించి సీజ్ చేసారు, తాగునీరు నిల్వ వుండె ట్యాంక్ తుప్పు పట్టి వుండటం గమనించారు, రూ. 360/- విలువైన విలువగల కార్న్ఫ్లోర్ లో నల్ల బీటిల్స్ సోకివుండటం గమనించారు, కల్తీ చేసినట్లు అనుమానించిన కారంపొడి రూ. 500/- నమూనా సేకరించి ల్యాబ్ కి పంప బడిందని అన్నారు . వారికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ లేనందున నోటీసు జారి చేసినట్లు తెలిపారు .శ్రీ వెంగమాంబ మెస్ లో తనికీలు నిర్వహించా వంటగదిలో డస్ట్బిన్లు తెరిచి వుండటం, కూరగాయలు నేలపై వుండటం, ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్క్యాప్లు మరియు అప్రాన్లు లేకపోవటం, వంటగది అస్తవ్యస్తంగా మరియు అపరిశుభ్రంగా వుండటం, ఫంగల్ సోకిన ఉల్లిపాయలు వుండటం, ఎడిబుల్ ఆయిల్ మొత్తం ధ్రువ గణన పరిమితి కంటే ఎక్కువగా వుండటం గమనించారు, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ లేనందున నోటీసులు జారి చేయడం జరిగిందని ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ - మొబైల్ బృందాలు పాల్గొన్నాయి.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మేజర్ న్యూస్,నంగునూర్:- ఆరుకాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జీడిపల్లి రజినికర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందంటారు. రైతుల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 2024-25 మార్కెటింగ్ సీజన్ కోసం వరితోపాటు 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల రైతుల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటలుకు 500 బోనస్, రైతు రుణమాఫీ అని హామీలు ఇచ్చి ఇంతవరకు వాటి ఊసులేదన్నారు. రైతు సంక్షేమాన్ని కోరే పార్టీ బిజెపిని అందరు గుర్తించాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు చౌడ్ చెర్ల వెంకట్రామిరెడ్డి, వల్లపు రెడ్డి రజనికర్ రెడ్డినాయకులు కోల సతీష్ గౌడ్,, బురుగు శ్రీనివాస్ గౌడ్, తుపాకుల నరేష్,పప్పు సురేందర్ రెడ్డి, వస్త్రాదుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ

# సభ్యుడిగా కూతురు రాజిరెడ్డి



మేజర్ న్యూస్,నంగునూర్:- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్( ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూతురు రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 19, 20 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగిన తృతీయ మహాసభలలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడ దశాబ్దాల కాలంగా రాజిరెడ్డి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. రాజిరెడ్డి ఎంపికపట్ల ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కలకుంట్ల రంగాచారి,పైడిపల్లి అరుణ్ కుమార్, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు నన్నె అజయ్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. కాగా తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సాఫీగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## సమన్వయ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గిరిజన సంక్షేమ శాఖ , సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో సంక్షేమ అధికారులు పోస్టుల కోసం గ్రేడ్ - ఎ - ఎఎ పరీక్షలను , జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్ష ను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా సంబంధిత అధికారులతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎలను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ,ఏ డి ఈ ఎస్ లావణ్య కుమారి , ఆరోగ్య శాఖ డి ఐ ఓ డా 'శశాంక్, టి ఎస్ ఆర్ టి సి డి ఎం ఉపేందర్ , సంగారెడ్డి రూరల్ సి ఐ పి .అశోక్ కుమార్ , కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకుడు , వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 51 జీవో రద్దు చేయాలని

# గ్రామపంచాయతీ కార్మికుల వినతి



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 51 జీవోను వెంటనే రద్దు చేసి గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను పరిష్కరించాలని గురువారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సందీప్ కుమార్ సుల్తాన్య పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఓ ఎస్ డి నరేందరకలిసి వినతి పత్రం అందజేశారు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మంచి జరుగుతుందని హామీ ఇచ్చినట్లు గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు మామిడా ల నరసింహులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగల లక్ష్మణ్ రవి శ్రీధర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జీలుగా పచ్చిరొట్టె సాగుతూనే నేల సారవంతం




కొండపాక మేజర్ న్యూస్ : రైతులు వారి పంట పొలాల్లో జీలుగా పచ్చి రొట్టె విత్తనాలను సాగు చేస్తే నేల సారాంతంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శని అన్నారు గురువారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో జీలుగా వేసిన పంట పొలాలను వారు పరిశీలించి మాట్లాడారు పచ్చి రొట్టె సాగు చేయడం వలన నేల సారవంతంగా ఉండడంతో పాటు నత్రజని పోషణకు నేరుగా మొక్కకు చేరుతుందని రైతులకు సూచించారు ఇవి సాగు చేయడం వల్ల పంట మార్పిడి కూడా జరగడం వల్ల వరి ధాన్యం పంటలకు అధిక దిగుబడి వస్తుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ జీలుగాపచ్చి రొట్టె విత్తనాలను తమ పొలాలలో సాగు చేసుకొని ఎక్కువ దిగుబడి పొందవచ్చని అన్నారు కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు